ఎన్టీఆర్ సేవలు మరువలేనివి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం టీడీపీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్య మంత్రి నందమూరి తారకరామారావు(ఎన్టీఆర్) చేసిన సేవలు మరువలేనివని పలువురు నేతలు కొనియాడారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా శనివారం ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, సనత్‌నగర్ నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాల్లో ఎన్టీఆర్ విగ్రహాలు, చిత్రపటాలకు టీడీపీ నేతలు, ఎన్టీఆర్ కుటుంబసభ్యులు, అభిమానులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



ఎర్రగడ్డలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ కార్పొరేటర్లు కంజర్ల సదాశివ యాదవ్, కిలారి మనోహర్, టీడీపీ నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు నాగళ్ల నరసింహారావు, కొయ్యాడ రాజ్‌కుమార్ గౌడ్, ప్రభాకర్‌రావు తదితరులు

- ఎర్రగడ్డ, జనవరి 18 (ఆంధ్రజ్యోతి)



ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు సదాశివ యాదవ్, పూర్ణచంద్రరావు, వి.శారద, సునీల్, ప్రసాదరాజు, విశ్వనాథ్, రాజు తదితరులు

- ఎర్రగడ్డ, జనవరి 18 (ఆంధ్రజ్యోతి)



మధురానగర్ కాలనీలో ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు విజయశ్రీ, వెంగళరావునగర్ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు మల్లికార్జున్‌నాయుడు, ప్రధాన కార్యదర్శి ఆర్‌సీహెచ్ నాయుడు, టీడీపీ నాయకులు గాలి రాజా చౌదరి

- పంజాగుట్ట, జనవరి 18(ఆంధ్రజ్యోతి)

డి సన్స్ పటోలా వస్త్ర ప్రదర్శన ప్రారంభం



పటోలా వస్త్ర ప్రదర్శనను ప్రారంభిస్తున్న నగర సామాజికవేత్త అలేఖ్యరెడ్డి

బంజారాహిల్స్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): బంజారా హిల్స్‌లోని రోడ్ నంబర్ 1లో గల లేబుల్స్ పాప్-అప్ స్పేస్‌లో ఏర్పాటైన డి సన్స్ పటోలా ఆర్ట్ వస్త్ర ప్రదర్శనను నగర సామాజికవేత్త అలేఖ్యరెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 'విభిన్నమైన హ్యాండ్లూమ్ చీరలతో పాటు ముఖ్యంగా పటోలా ఆర్ట్ చీరలు, పటోలా హ్యాండ్లూమ్, సిల్క్ వస్త్ర ఉత్పత్తులను ఒకే వేదికలో ప్రదర్శించడం అభినందనీయమని అన్నారు. నేరుగా వీవర్ నుంచి వినియోగదారునికి అందించేందుకు ఏర్పాటైన ఈ ప్రదర్శనను ప్రతి ఒక్కరూ సందర్శించి, చేనేతకారులను ప్రోత్సహించాలని కోరారు. డి సన్స్ పటోలా ఆర్ట్ నిర్వాహకులు భవిన్ మాట్లాడుతూ నేత కార్మికులను ప్రోత్సహించడంతో పాటు చేనేత పరిశ్రమకు మార్కెట్‌ను అందించడమే ఈ ఎగ్జిబిషన్ ప్రధాన లక్ష్యమని వివరించారు. ఈనెల 27 వరకు కొనసాగనున్న ప్రదర్శనలో పటాన్ పటోలా, బనారసి, జరీకోట, చందేరి, కశ్మీరీ, మహేశ్వరి, వెంకటగిరి పట్టు, కంచి పట్టు, డ్రెస్ మెటీరియల్స్ వంటి 10 వేల రకాల వస్త్రోత్పత్తులు అందుబాటులో ఉంటాయని, సిల్క్ కో-ఆపరేటివ్ సొసైటీలు తమ ఉత్పత్తులను వివిధ రాష్ట్రాల నుంచి ప్రదర్శిస్తున్నట్టు చెప్పారు.

● డైరీ, క్యాలెండర్‌ల ఆవిష్కరణ



సహకారశాఖ గెజిటెడ్ అధికారుల సంఘం డైరీ, క్యాలెండర్‌ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం సెక్రటేరియట్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు జగన్‌మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శి భీమ్‌రాజ్‌తో పాటు సభ్యులు పాల్గొన్నారు.

- మంగళ్‌హాట్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి)



జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ టెక్నికల్ స్టాఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన డైరీని ఆవిష్కరిస్తున్న అసోసియేషన్ ప్రెసిడెంట్ కవినాథ్, జనరల్ సెక్రటరీ పి.బాలనందస్వామి, అడ్వైజర్ ఎం.రంజిత్‌కుమార్, రాజేందర్‌కుమార్ తదితరులు

- హైదరాబాద్ సిటీ, జనవరి 18 (ఆంధ్రజ్యోతి)



● డీవైఎఫ్ఐ నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం బేగంపేటలో ఆవిష్కరిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జావిద్, నాయకులు రాజయ్య, హస్మిత, తదితరులు

- హైదరాబాద్ సిటీ, జనవరి 18 (ఆంధ్రజ్యోతి)

మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు

● మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



వెంకటేశ్వరనగర్‌లో స్థానికులతో మాట్లాడుతున్న మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే దానం, జెడ్సీ అనురాగ్ జయంతి, కార్పొరేటర్ కవితారెడ్డి

బంజారాహిల్స్, జనవరి 18(ఆంధ్రజ్యోతి): నగరంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు. శనివారం వెంకటేశ్వరనగర్‌కాలనీ, షేక్‌పేట డివిజన్‌లో ఎమ్మెల్యే దానం నాగేందర్, జోనల్ కమిషనర్ అనురాగ్‌జయంతి, కార్పొరేటర్లు మన్నె కవితారెడ్డి, మహ్మద్ రషీద్‌తో కలిసి మేయర్ పర్యటించారు. ఈ సందర్భంగా వారు సింగాడికుంటలో తెలంగాణ భవన్ నుంచి బంజారాలేక్ వరకు రూ.30 కోట్లతో జరుగుతున్న బాక్స్ డ్రైన్ నాలా పైప్‌లైన్ పనులను పరిశీలించారు. డ్రైన్ నాలా పనులతో పాటుగా మంచినీటి పైప్‌లైన్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని జలమండలి అధికారులను మేయర్ ఆదేశించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి నగర వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో పర్యటించి దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంతో పాటు ప్రజలకు కనీస సదుపాయాలు కల్పించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని తెలిపారు. మొదట స్టాండింగ్ కమిటీ సభ్యుల వార్డుల్లో పర్యటించిన తరువాత మిగతా వార్డుల్లో పర్యటిస్తామని తెలిపారు. ఎక్కువగా చెత్త వేసే ప్రదేశాలను గుర్తించి డస్ట్‌బిన్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఆటోమెటిక్ బిన్‌లు ఏర్పాటు చేసే దిశగా జీహెచ్ఎంసీ ఆలోచిస్తుందని ఆమె తెలిపారు. షేక్‌పేట వద్ద ఏర్పాటు చేసిన చెత్త సేకరణ మిషన్‌ను ఆమె పరిశీలించారు.

ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడుతూ బాక్స్ డ్రైన్ నిర్మాణం వల్ల ఎవరి ఇళ్లకు ఇబ్బంది కలగదని స్థానికులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రతాప్‌నగర్‌లో ప్రతిపాదించిన మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్ నిర్మాణానికి స్థల పరిశీలన పూర్తి అయిందని త్వరలో పనులు మొదలవుతాయని ఆయన తెలిపారు. కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు అయిన నేపథ్యంలో పనులు త్వరగా మొదలుపెట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ శివకుమార్ నాయుడు, ఎస్ఎన్‌డీపీ సీఈ కోటేశ్వరరావు, జోనల్ ఎస్ఈ రత్నాకర్, డీసీ రజనీకాంత్‌రెడ్డి, ఈఈ విజయ్‌కుమార్, జోనల్ యూబీడీ, యూసీడీ, ఏఎంఅండ్‌హెచ్‌ఓ భార్గవ్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

మిషన్ మోడ్‌లో ఫైల్స్‌ను పరిష్కరించాలి

● కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

హైదరాబాద్ సిటీ, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): తమ శాఖల్లో పెండింగ్‌లో ఉన్న ఫైల్స్‌ను మిషన్‌మోడ్‌లో పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శనివారం వివిధ సెక్షన్ల పనితీరుపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ ఫైల్స్‌ను ట్రాక్ చేసి, త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. చేసిన పనులను ఎక్సల్ షీట్‌లో నమోదు చేసి పారదర్శకంగా ఉండాలన్నారు. సూపరింటెండెంట్లు ప్రతివారం సంబంధిత సిబ్బందితో సమీక్షలు నిర్వహించి పనితీరును మెరుగుపరుచుకోవాలని సూచించారు. మూడు నెలలకు పైబడిన ఫైల్స్‌ను స్పెషల్ డ్రైవ్ ద్వారా పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ముకుందరెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి, సెక్షన్ సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సమయం కేటాయించాలి

దక్షిణ డిస్కం సీఎండీ ఛాంబర్ ఎదుట1104 యూనియన్ నేతల నిరసన



టీజీఎస్పీడీసీఎల్ ఛాంబర్ ఎదుట నిరసన తెలుపుతున్న యూనియన్ నేతలు

హైదరాబాద్ సిటీ, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు సమయం కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఖైరతాబాద్‌లోని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ప్రధానకార్యాలయంలో సీఎండీ ఛాంబర్ ఎదుట 1104 యూనియన్ నేతలు శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ నేతలు మాట్లాడుతూ సీఎండీ సమయం కేటాయించడం లేదని, కనీసం మెడికల్ గ్రౌండ్‌లో 7 నెలలుగా ఉద్యోగాలిచ్చే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగుల సమస్యలు వినేందుకు కూడా సీఎండీ సమయం కేటాయించకపోతే ఎలా అంటూ ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యోగులు ప్రధాన కార్యాలయానికి రాకుండా పోలీసులను ఏర్పాటు చేయడంతో పాటు విజిలెన్స్ అధికారులతో గేట్లు మూయించివేస్తున్నారని యూనియన్ నేతలు ఆరోపించారు. 30-35 ఏళ్లుగా విద్యుత్‌సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులను కార్యాలయాలకు రాకుండా ఆంక్షలు విధిస్తున్నారని, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. ఇన్‌చార్జి డైరెక్టర్లు ఉండటంతో ఏడాది కాలంగా ప్రతి పని సీఎండీ నేరుగా పరిశీలిస్తే తప్పా ముందుకు వెళ్లని పరిస్థితులు నెలకొన్నాయని వారు తెలిపారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీలకు టికెట్లు ఇవ్వాలి : జాజుల



అభివాదం చేస్తున్న జాజుల శ్రీనివాస్ గౌడ్, తదితరులు

పంజాగుట్ట, జనవరి 18(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో త్వరలో జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు జనాభా దామాషా ప్రకారం టికెట్లు ఇవ్వాల్సిందేనని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. టికెట్లు ఇవ్వకపోతే ఆ పార్టీలకు పతనం తప్పదని, స్వతంత్ర అభ్యర్థులుగా బీసీలను బరిలో నిలుపుతామని ఆయన హెచ్చరించారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో బీసీ సంఘాల నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థిగా, నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ఇప్పటికే ఉపాధ్యాయ సంఘాలైన పీఆర్టీయూ, యూటీఎఫ్, టీపీఎస్, అన్ని సంఘాలు అగ్రకుల అభ్యర్థులను బరిలోకి దింపుతున్నాయని అన్నారు. బీసీలను విస్మరించి రెండు మూడు శాతం లేని అగ్రకులాలను బరిలోకి దింపితే వారిని ఈ ఎన్నికలలో ఖచ్చితంగా ఓడించి తీరుతామని ఆయన హెచ్చరించారు. బీసీ కులగణన చేసి కూడా బీసీలకు టికెట్లు ఇవ్వకపోతే కాంగ్రెస్ పార్టీని బీసీలు ఎప్పటికీ నమ్మరని, ఈ విషయాన్ని రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళ్తామని ఆయన తెలిపారు. రెండు మూడు రోజుల్లోనే ఎమ్మెల్సీ ఎన్నికలు బీసీల పాత్ర, భవిష్యత్ కార్యాచరణపై హైదరాబాదులో బీసీ మేధావులు, బీసీ సంఘాలు, కుల సంఘాలతో విస్తృత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసి నిర్ణయం తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, రాష్ట్ర కన్వీనర్ బాలగోని బాలరాజు గౌడ్, బీసీ విద్యార్థి, మహిళా సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షురాలు బి.మణిమంజరి సాగర్, బి.సదానందం, కె.వెంకటేష్ గౌడ్, సిద్ధాంతం శ్యామల, గుంటి మహేష్, ఇంద్రం రజక పాల్గొన్నారు.

రేషన్‌కార్డుల సర్వేలో దళారుల జోక్యాన్ని నివారించండి



డీసీ సమ్మయ్యకు వినతి పత్రం అందజేస్తున్న బీజేపీ రాష్ట్ర నాయకులు మర్రి పురురవారెడ్డి, తదితరులు

బేగంపేట, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం నిర్వహించనున్న రేషన్‌కార్డుల సర్వేలో దళారుల జోక్యాన్ని నివారించాలని బీజేపీ రాష్ట్ర యువనాయకులు మర్రి పురురవారెడ్డి కోరారు. ఈ మేరకు శనివారం బేగంపేట సర్కిల్ డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ సమ్మయ్యను పార్టీ నేతలతో కలిసి మర్రి పురురవారెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేలో నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రవీందర్‌రెడ్డి, కె.కృష్ణ, అంబాలా ఈశ్వర్‌బాబు, కిరీట, వికాస్, తదితరులు పాల్గొన్నారు.

మూట, ముల్లెతో మల్లన్న చెంతకు.. నేడే పట్నంవారం..

● ప్రారంభం కానున్న జానపదుల మహాజాతర
● భక్తజనంతో ఆలయ పరిసరాల కిటకిట
● వసతిగదులు దొరకక భక్తుల ఇబ్బందులు



కొమురవెల్లి మల్లికార్జునస్వామి దేవాలయం వద్ద భక్తుల రద్దీ

చేర్యాల, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): జానపదుల జనజాతరకు ప్రముఖ శైవక్షేత్రం కొమురవెల్లి మల్లికార్జునస్వామి దేవాలయం ముస్తాబైంది. జాతరలో మొదటి ఆదివారం (పట్నంవారం) మల్లన్న దర్శనార్థం హైదరాబాద్‌కు చెందిన భక్తులు శనివారం సాయంత్రానికి మూటముల్లెతో కొమురవెల్లికి చేరుకున్నారు. దీంతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. భక్తులు కాళ్లు, చేతులు శుభ్రపరచుకోకుండానే నేరుగా స్వామివారిని ధూళిదర్శనం చేసుకుని ఒడిబియ్యాలు పోసి మొక్కులు తీర్చుకున్నారు. ఆదివారం మల్లన్నకు బోనాలు, పట్నాలు వేసి మొక్కులు చెల్లించుకోవడంతో పాటు మల్లన్న ఆలయగుట్టపై ఉన్న ఎల్లమ్మ దేవతకు బోనాలు నివేదించనున్నారు. సోమవారం తోటబావి ప్రాంగణంలో హైదరాబాద్ యాదవసంఘం ఆధ్వర్యంలో పెద్దపట్నం, అగ్నిగుండాలు నిర్వహించనున్నారు. ఇందుకోసం స్నానాల కోసం తోటబావి, కోడెల స్తంభం, మల్లన్న చెరువు సమీపంలో బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్ సిద్ధం చేశారు. ధర్మ, ప్రత్యేక, వీఐపీల క్యూలైన్ ఏర్పాటు చేశారు.

కానరాని ఉచిత వాహన సౌకర్యం

కొమురవెల్లి శివారులోనే వాహనాలను ఆపిన నేపథ్యంలో పార్కింగ్ ప్రదేశాల నుంచి భక్తులను ఆలయం వరకు తీసుకువచ్చేందుకు ఉచిత వాహన సౌకర్యం ఏర్పాటు చేయాలని మంత్రి కొండా సురేఖ సూచించారు. కానీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో భక్తులు, ముల్లె, మూట నెత్తినపెట్టుకుని వంట సామగ్రి చేతపట్టుకుని నడుచుకుంటూ వచ్చి తంటాలుపడ్డారు.

చుక్కలనంటిన ప్రైవేటు గదుల అద్దె

ఆలయ పరిధిలోని గదులను దాతలకు కేటాయించగా, భక్తుల రద్దీ కారణంగా ప్రైవేటు గదుల యజమానులు మూడు రోజులకు రూ.4-8 వేల చొప్పున అద్దె అడ్డగోలుగా వసూలు చేశారు. చిన్నపాటి ఖాళీస్థలంలో తడకలు అడ్డుపెట్టి రూ.2వేలు చొప్పున అద్దెకు ఇచ్చారు. ఆర్థిక స్తోమత లేనివారు ఆరుబయట ప్రదేశాలలో గుడారాలు వేసుకోగా, మరికొంతమంది చెట్టు నీడన తలదాచుకున్నారు.

ఫ్లెక్సీలపై బీఆర్ఎస్, సీపీఎం ఆగ్రహం

ఆలయ రాజగోపుర ఆవరణతో పాటు జనం ఎక్కువగా ఉండే ప్రధాన ప్రదేశాలలో కటౌట్లు ఏర్పాటు చేయడంతో బీఆర్ఎస్, సీపీఎం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఫ్లెక్సీలు తొలగించాలని డిమాండ్ చేశారు.

బీజేపీ అమీర్‌పేట డివిజన్ అధ్యక్షుడిగా పవన్‌కుమార్



పవన్ కుమార్

అమీర్‌పేట, జనవరి 18(ఆంధ్రజ్యోతి): భారతీయ జనతా పార్టీ అమీర్‌పేట డివిజన్ అధ్యక్షుడిగా అనంత పవన్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు పవన్‌కుమార్‌కు మహంకాళి సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షులు బూర్గుల శ్యామ్‌సుందర్‌గౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్యామ్‌సుందర్‌గౌడ్, కార్పొరేటర్ సరళకు పవన్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

ప్రారంభమైన త్యాగరాజ స్వామి సంగీతోత్సవాలు

పంజాగుట్ట, జనవరి 18(ఆంధ్రజ్యోతి): విజ్ఞాన సమితి వేద వేదాంత సంగీత సాహిత్య ప్రచార సభ ఆధ్వర్యంలో వెంకటరమణ మహిళామండలి, ఆనంద్‌నగర్ మహిళామండలి, ఆనంద్‌నగర్ సంక్షేమ సంఘం, పద్మావతినగర్ మహిళామండలి సౌజన్యంతో 178వ శ్రీ త్యాగరాజ స్వామి సంగీతోత్సవాలు, విజ్ఞాన సమితి 48వ వార్షిక ఉత్సవాలు శనివారం ఆనంద్‌నగర్ కమ్యూనిటీ హాలులో వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం కలశస్థాపన, ఉపనిషత్ పారాయణం, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, త్యాగరాజ అష్టోత్తరాలతో సాప్తాహిక దీక్షతో వేడుకలు మొదలయ్యాయి. మొదటిరోజు పాములేటి నరసింహ బృందంచే నాదస్వర కచేరి జరిగింది. కేంద్ర సంగీత నాటక అకాడమీ బహుమతి గ్రహీత, రసికకళా భారతి విద్వాన్ దరూరి రాఘవాచారికి సంగీత విజ్ఞాన విశారద బిరుదును ప్రదానం చేశారు. జంటనగరాల్లోని ప్రముఖ సంగీత విద్వాంసులచే శ్రీ త్యాగరాజస్వామి ఘనరాగ పంచరత్న కీర్తనల సమష్టి గానం, సంగీత కచేరీలు ఆకట్టుకున్నాయి. ఈనెల 25 వరకు ఆరాధనోత్సవాలు, సంగీతోత్సవాలు జరుగుతాయని సమితి అధ్యక్ష, కార్యదర్శులు సూరి వెంకటేశ్వర్లు, వి.వి సుజ్ఞాన్, సంగీత ప్రియులు, సంగీత విద్వాంసులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

అరుదైన ఆభరణాల ప్రదర్శన



నగలను ప్రదర్శిస్తున్న మోడల్

బంజారాహిల్స్, జనవరి 18(ఆంధ్రజ్యోతి): అరుదైన బంగారు ఆభరణాలు, అపురూపమైన కలెక్షన్స్‌ను నగరవాసులు తిలకించేలా బంజారాహిల్స్ తాజ్ కృష్ణాలో బిగ్గెస్ట్ జ్యువెలరీ పేరిట ఆభరణాల ప్రదర్శన శనివారం మొదలైంది. 3 రోజుల పాటు జరగనున్న ఈ ప్రదర్శనలో పలువురు సోషలైట్లు, నగర పేజ్ త్రి పీపుల్ పాల్గొన్నారు.

● ఇందిరమ్మ ఇళ్ల సర్వే



సోమాజిగూడ డివిజన్‌లో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే గురించి అధికారులను, సిబ్బందిని అడిగి తెలుసుకుంటున్న కార్పొరేటర్ వనం సంగీతాశ్రీనివాస్ యాదవ్

- బంజారాహిల్స్, జనవరి 18(ఆంధ్రజ్యోతి)

పెళ్లైన నాలుగు నెలలకే యువతి ఆత్మహత్య



రోషిణి

బంజారాహిల్స్, జనవరి 18(ఆంధ్రజ్యోతి): పెళ్లైన నాలుగు నెలలకే యువతి ఆత్మహత్య చేసుకుంది. ఫిలింనగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బీహార్‌కు చెందిన రిషిణి(20) కొద్దికాలం క్రితం కుటుంబసభ్యులతో కలిసి నగరానికి వచ్చి పద్మాలయ అంబేడ్కర్‌నగర్‌లో నివాసం ఉంటుంది. గతేడాది అక్టోబరులో పింటు బిశ్వాస్‌తో ఆమె వివాహం జరిగింది. ఈనెల 17న ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. 'నా చావుకు ఎవరూ కారణం కాదు' అని సెల్ఫీ వీడియో తీసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఫిలింనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పబ్‌లో వ్యక్తిపై దాడి

బంజారాహిల్స్, జనవరి 18(ఆంధ్రజ్యోతి): పబ్‌లో ఓ వ్యక్తిపై గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. జూబ్లీహిల్స్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కుత్బుల్లాపూర్‌కు చెందిన బాలకృష్ణ ప్రైవేట్ ఉద్యోగి. ఈనెల 17న ఆయన జూబ్లీహిల్స్‌లోని క్లబ్ రేగ్ పబ్‌కు తోటి ఉద్యోగులతో కలిసి వెళ్లాడు. డ్యాన్స్ ఫ్లోర్‌పై ఉండగా ఓ యువకుడి చేతికి బాలకృష్ణ తగిలాడు. ఈ విషయమై గొడవజరగగా బాలకృష్ణ సారీ చెప్పాడు. కానీ, సదరు యువకుడు మరో ఐదుగురితో కలిసి బాలకృష్ణపై దాడి చేశాడు వారి నుంచి తప్పించుకొని బయటకు రాగ మరో 15 మంది అడ్డగించి దాడి చేశారు. దీంతో తీవ్రంగా గాయపడ్డ బాలకృష్ణకు తోటి ఉద్యోగులు ఆస్పత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

స్నేహంగా ఉన్నందుకు పెళ్లి చేసుకోవాలని వేధిస్తున్నాడు

● యువకుడిపై యువతి ఫిర్యాదు

బోరబండ, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): 'దగ్గరి బంధువు అయిన ఓ యువకుడితో స్నేహంగా ఉన్నందుకు నాపై తప్పుడు ఆరోపణలు చేస్తూ మానసికంగా వేధిస్తున్నాడు' అని యువతి మధురానగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. సీఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. జగిత్యాలకు చెందిన ఓ యువతి మధురానగర్‌లోని ఓ ప్రైవేట్ హాస్టల్‌లో ఉంటూ ప్రైవేట్ ఉద్యోగం చేస్తోంది. అదే ప్రాంతానికి చెందిన దగ్గరి బంధువు జి.రఘువంశీ బోరబండలో ఉంటున్నాడు. రఘువంశీ ఆ యువతితో కొంతకాలంగా స్నేహంగా ఉంటూ ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని చెప్పాడు. దీనికి ఆ యువతి నిరాకరించడంతో వివిధ సందర్భాల్లో ఇద్దరూ కలిసి దిగిన ఫొటోలు చూపిస్తూ బెదిరింపులకు పాల్పడ్డాడు. 'మా ఇద్దరికి నిశ్చితార్థం అయ్యిందని, పెళ్లి చేసుకుంటామని తప్పుడు ప్రచారం చేస్తున్నాడు' అని ఆ యువతి మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని సీఐ శ్రీనివాస్ తెలిపారు.

ఉద్యోగం ఇప్పిస్తానని మోసం

బోరబండ, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి రూ.2లక్షలు తీసుకుని మోసం చేసిన సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కాచిగూడకు చెందిన కె.వేణుగోపాల్‌రెడ్డి సోదరుడు నరేందర్‌రెడ్డి ఉద్యోగ అన్వేషనలో ఉన్నాడు. నరేందర్‌రెడ్డి మిత్రుడు ప్రవీణ్ వరంగల్‌కు చెందిన వేల్పుల నగేష్‌ను పరిచయం చేశారు. నరేందర్‌రెడ్డికి ఉద్యోగం ఇప్పిస్తానని నగేష్ నమ్మించి రెండు లక్షల రూపాయలు తీసుకున్నాడు. బ్లూఫోనిక్స్ ఫెసిలిటిస్ మేనేజ్‌మెంట్ సర్వీస్ సంస్థలో ఉద్యోగం ఇప్పించాడు. 2024 ఆగస్టు నుంచి జీతం ఇవ్వడం లేదని, జీతం ఇవ్వాలని నిలదీయగా యాజమాన్యం సంస్థను మూసివేసి పారిపోయింది. ఈ మేరకు బాధితుడు మధురానగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు ప్రభుత్వ బడుల నివేదికను అందజేస్తున్న ఎంవీ ఫౌండేషన్ ప్రతినిధులు

ప్రభుత్వ బడులపై ప్రత్యేక దృష్టి

● ఎమ్మెల్యే శ్రీ గణేష్

అడ్డగుట్ట, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో ఉన్న ప్రభుత్వ బడులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు. శనివారం బాలల హక్కుల పరిరక్షణ వేదిక, ఎంవీ ఫౌండేషన్ ప్రతినిధులు భాగ్యలక్ష్మి, సువర్ణ, లక్ష్మీనారాయణ, ప్రవీణ్, దుర్గ, రమాదేవి, జమునలు ఎమ్మెల్యేను కలిసి విద్యా వ్యవస్థపై తయారు చేసిన నివేదికను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ విషయంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని అన్ని ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన వసతులు కల్పించడానికి కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ బడుల్లో స్వయంగా తాను పరిశీలిస్తానన్నారు. మారేడుపల్లి మండలంలో ఉన్న కొన్ని ప్రభుత్వ బడుల్లో టీచర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాని, మరికొన్ని ప్రభుత్వ పాఠశాలలో సదుపాయాలు లేక విద్యార్థులు డ్రాప్ ఔట్ అవుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

మారేడుపల్లి, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. శనివారం ముఖ్యమంత్రి సహాయనిధి కింద 36 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే శ్రీగణేష్ పికెట్‌లోని తన క్యాంపు కార్యాలయంలో చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఆరోగ్యంపై రేవంత్‌రెడ్డి సర్కారు కట్టుబడి ఉందన్నారు. అందులో భాగంగానే ఆరోగ్యశ్రీని 5 నుంచి 10 లక్షలకు పెంచిందన్నారు.



ఎస్సై సుధాకర్‌కు ఫిర్యాదు చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

రామ్మూర్తిపై చర్యలు తీసుకోవాలి

బౌద్ధనగర్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): మాదిగ రిజర్వేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగపై అనుచిత వ్యాఖ్యలు చేసి కించపరిచే విధంగా మాట్లాడిన మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎమ్మార్పీఎస్, మహాజన సోషలిస్ట్ పార్టీ (ఎంఎస్‌పీ) నాయకులు శనివారం వారాసిగూడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు బి.విజయ మాదిగ, ఎంఎస్‌పీ హైదరాబాద్ జిల్లా అధికార ప్రతినిధి డప్పు మల్లికార్జున్ మాదిగ తదితరులు అడ్మిన్ ఎస్సై సుధాకర్‌కు ఫిర్యాదు చేశారు. అసభ్యంగా రెచ్చగొట్టే మాటలు మాట్లాడిన రామ్మూర్తిని వెంటనే అరెస్ట్ చేయాలని వారు కోరారు. సత్యనారాయణ, పాండు మాదిగ, కె.సాయికుమార్, మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.



ముఖ్య అతిథి రఘునందన్‌తో కళాశాల విద్యార్థులు, లెక్చరర్లు

త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాలు

చిలకలగూడ, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): త్యాగరాజ స్వామి పంచరత్న కీర్తనల పరిమళాలు నిత్యనూతనమని తెలంగాణ సాంస్కృతిక శాఖ ఉప సంచాలకులు రఘునందన్ శర్మ అన్నారు. సికింద్రాబాద్, మారేడుపల్లి, శ్రీభక్త రామదాసు ప్రభుత్వ సంగీత నృత్యకళాశాలో 178వ త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాలు పురస్కరించుకుని శనివారం కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆయన రచన చేసిన పంచరత్న కీర్తనలు రాగ, భావయుక్తంగా గానం, వీణ, వయోలిన్, మృదంగాలపై శ్రావ్యంగా పలికించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన రఘునందన్ శర్మ మాట్లాడుతు ఇదే కళాశాలలో సంగీతం నేర్చుకున్నానని, సంగీతంతో వత్తిడి దూరమై మనశాంతి లభిస్తుంని తెలిపారు. ప్రిన్సిపాల్ మహావాది సరిత త్యాగరాజ స్వామి పంచరత్న కీర్తనలు కృతి చేసిన సందర్భంగా వాటి ప్రాముఖ్యత వివరించారు. కార్యక్రమంలో మాజీ ప్రిన్సిపాల్ శారద(వీణ), లెక్చరర్లు నాగేశ్వరరావు(మృదంగం), అనిల్(వయోలిన్) వాద్య సహకారం అందజేశారు.



దొంగలు తెరిచిన షట్టర్

ఏడు వస్త్ర దుకాణాల్లో చోరీ

తిరుమలగిరి జనవరి 18 (ఆంధ్రజ్యోతి): తిరుమలగిరి పోలీస్ స్టేషన్‌కు కూత వేటు దూరంలో వరుసగా 7 వస్త్ర దుకాణాల షట్టర్లను తెరిచి దుండగులు చోరీ చేశారు. దుకాణ యజమానులు తిరుమలగిరి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తిరుమలగిరి చౌరస్తా వద్ద వరుసగా 7 వస్త్ర దుకాణాలు ఉన్నాయి. దొంగలు శుక్రవారం అర్ధరాత్రి నాలుగు షాపుల షట్టర్లు తీసి ఒక షాపులో కౌంటర్‌లోని రూ.2000 నగదు, మరో షాపులో రూ. 27000 నగదు, ఇంకొక షాపులో రూ. 15000, మరో షాపులో రూ. 18000 నగదును దోచుకున్నారు. అదే లైన్‌లో ఉన్న మరో 3 షాపుల షట్టర్లను ఓపెన్ చేయడం రాకపోవడంతో పరారయ్యారు. ఉదయం షాపులను ఓపన్ చేయడానికి వచ్చిన షాపుల యజమానులు షటర్లు తెరిచి ఉండడంతో కంగుతిన్నారు. లోపలికి వెళ్లి కౌంటర్లను చెక్ చేయగా డబ్బులు కనిపించక పోవడంతో తిరుమలగిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దొంగతనాలు జరిగిన తీరును పరిశీలించారు. సీసీ కెమెరా ఫుటేజీలను పరిశీలించగా ముఖానికి మాస్కులు కట్టుకుని ముఖాలు కనిపించకుండా ఉన్నట్లు పేర్కొన్నారు. ఉన్నతాధికారులకు సమాచారం అందించగానే డాగ్ స్క్వాడ్ టీమ్, క్లూస్ టీమ్ షాపుల వద్దకు చేరుకుని పరిశీలించారు. షాపులను తనిఖీ చేసి వేలి ముద్రలు సేకరించారు. కేసు నమోదు చేసుకుని పోలీసులు విచారణ చేస్తున్నారు. వరుసగా సెలువలు వచ్చిన నేపథ్యంలో అంతరాష్ట్ర దొంగల ముఠా నగరానికి చేరుకుని తిరుమలగిరి పోలీస్ స్టేషన్ ప్రాంతాన్ని ఎంచుకుని దొంగతనాలకు పాల్పడ్డారని పోలీసులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

రైలు కింద పడి గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): బొల్లారం రైల్వే స్టేషన్ వద్ద ఓ గుర్తుతెలియని వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. సికింద్రాబాద్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ పండరి తెలిపిన వివరాల ప్రకారం... బొల్లారం బజారు-బొల్లారం రైల్వేస్టేషన్‌ల మార్గమధ్యలో శనివారం గుర్తుతెలియని 30 ఏళ్ల వ్యక్తి కృష్ణా ఎక్స్‌ప్రెస్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని విచారణ చేస్తే కృష్ణా ఎక్స్‌ప్రెస్ రైలు వెళుతున్న సమయంలో రైలుకు అడ్డంగా వచ్చి ఆత్మహత్య చేసుకున్నాడని రైలు డ్రైవర్ ద్వారా సమాచారం తెలిసింది. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.





ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న టీడీపీ సికింద్రాబాద్ ఇన్‌చార్జి వల్లారపు శ్రీనివాస్‌కుమార్



నామాలగుండు చౌరస్తాలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు



వారాసిగూడ చౌరస్తాలో నివాళులర్పిస్తున్న టీడీపీ బౌద్ధనగర్ డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ తదితరులు



రెజిమెంటల్‌బజార్‌లో ఎన్టీఆర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు

ఎన్‌టీఆర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

● తారక రామునికి ఘన నివాళి

బౌద్ధనగర్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): విశ్వవిఖ్యాత, నటసార్వభౌమ నటరత్న, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు వర్ధంతిని బుధవారం సికింద్రాబాద్, కంటోన్మెంట్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఘనంగా జరిగాయి. ఎన్టీఆర్ ఘాట్ వద్ద టీడీపీ సికింద్రాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వల్లారపు శ్రీనివాస్‌కుమార్, నాయకులు చిరంజీవి రాజు, శశిరేఖ, కాతా విజయ్, శంకర్‌ముదిరాజ్ తదితరులు ఎన్టీఆర్ సమాధి వద్ద పుష్పాగుచ్ఛాలుంచి నివాళులర్పించారు. నామాలగుండు చౌరస్తాలో సీతాఫల్‌మండి డివిజన్ అధ్యక్షుడు జీవీ కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో సికింద్రాబాద్ ఇన్‌చార్జి వల్లారపు శ్రీనివాస్‌కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారాసిగూడ చౌరస్తాలో జరిగిన వర్ధంతి వేడుకల్లో బౌద్ధనగర్ డివిజన్ అధ్యక్షుడు గరిగే ప్రవీణ్‌కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కార్యక్రమంలో నాయకులు మంద వెంకటస్వామి, సుధాకర్, కత్తెర శ్రీనివాస్‌యాదవ్, రాజు, శంకర్, ప్రవీణ్‌ముదిరాజ్, లక్ష్మణ్‌ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

పికెట్ జేబీఎస్ చౌరస్తాలో

మారేడుపల్లి, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): తెలుగుజాతి ఔనత్యాన్ని ప్రపంచ నలుమూలల వ్యాప్తి చేసిన ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయంగా నిలిచాయని టీడీపీ పొలిట్ బ్యూరో మెంబర్ అరవింద్ కుమార్ గౌడ్ కొనియాడారు. శనివారం ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని పికెట్ జేబీఎస్ చౌరస్తాలోని ఎన్టీఆర్ విగ్రహానికి మల్కాజిగిరి పార్లమెంట్ టీడీపీ అడ్‌హక్ కమిటీ మెంబర్స్ జె.నర్సింగరావు, అనురాధ, పద్మావతితో పాటు కంటోన్మెంట్ నియోజకవర్గ టీడీపీ పార్టీ శ్రేణులతో కలిసి ఆయన పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు ప్రతాప్, డీఆర్ శ్రీనివాస్, ఎస్‌కె బాబు, మధుసూధనరావు, మల్లేష్, గోపి, అరవింద్, అశోక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌తోనే అడ్డగుట్ట అభివృద్ధి

అడ్డగుట్ట, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): అడ్డగుట్ట డివిజన్‌లో అభివృద్ధి జరిగిందంటే మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ పుణ్యమేనని టీడీపీ సీనియర్ నాయకుడు చందర్ ముదిరాజ్ అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా అడ్డగుట్టలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.



ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా అన్నదానం చేస్తున్న కంటోన్మెంట్ టీడీపీ శ్రేణులు



మాణికేశ్వర్‌నగర్‌లో ఎన్టీఆర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు



అడ్డగుట్ట ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళర్పిస్తున్న టీడీపీ నాయకుడు చందర్ ముదిరాజ్



పద్మారావునగ్ కూడలిలోని ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ప్రముఖ న్యాయవాది గందం గురుమూర్తి, తదితరులు



బైబిల్ హౌస్ చౌరస్తాలోని ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న బన్సీలాల్‌పేట్ వాసులు



బొల్లారం బజార్‌లో నివాళులర్పిస్తున్న ఎన్టీఆర్ అభిమానులు, టీడీపీ శ్రేణులు

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

● పద్మారావునగర్, వెంకటాపురంలో తలసాని పర్యటన

పద్మారావునగర్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): ప్రజల అవసరాల కోసం అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం పద్మారావునగర్, వెంకటాపురం కాలనీలో రూ.40 లక్షలతో చేపట్టనున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వెంకటాపురం కాలనీ వాసులు రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక ఎదుర్కొంటున్న అనేక సమస్యలను స్థానికులు తన దృష్టికి తేవడంతో వెంటనే అభివృద్ధి పనులు చేపట్టి తన హయాంలోనే పరిష్కరించానని గుర్తు చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కుర్మ హేమలత, డీసీ సమ్మయ్య, ఈఈ సుదర్శన్, జలమండలి జీఎం వినోద్,టౌన్ ప్లానింగ్ డీసీపీ సుస్మిత, లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్‌కుమార్ గౌడ్ కాలనీ ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

బోయగూడలో....

బన్సీలాల్‌పేట్ డివిజన్ న్యూబోయగూడలోని ఉప్పలమ్మ దేవాలయం పరిధిలో వివిధ శాఖల అధికారులతో కలసి తలసాని శ్రీనివాస్ యాదవ్ పర్యటించి స్థానికుల సమస్యలను తెలుసుకున్నారు. ఆలయం పక్కనే ఉన్న బస్తీలో రోడ్లు లేక మురికినీరు రోడ్లపై పారుతుండడంతో ఇబ్బందులు పడుతున్నామని తలసాని దృష్టికి తేవడంతో వెంటనే స్పందించిన ఆయన రోడ్ల నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అక్కడ ఉన్న డీసీ సమ్మయ్యను ఆయన ఆదేశించారు. బోయగుడా టింబర్ డిపో లైన్‌లో రూ.20 లక్షలతో చేపట్టనున్న డ్రైనేజీ పైప్‌లైన్ పనులను ప్రారంభించారు. అధికారులు, స్థానికులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఆలుగడ్డబావి జంక్షన్‌లో ఫ్రీ లెఫ్ట్‌పై అవగాహన

బౌద్ధనగర్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): ఆలుగడ్డబావి జంక్షన్ వద్ద ద్విచక్ర వాహనదారులకు ఫ్రీ లెఫ్ట్‌పై శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రోడ్డు భద్రత వారోత్సవాలు పురస్కరించుకుని చిలకలగూడ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సిహెచ్.శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఈస్ట్‌జోన్ ట్రాఫిక్ డీసీపీ అశోక్‌కుమార్, ఏసీపీ సంపత్‌కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ఫ్రీ లెఫ్ట్‌వద్ద వాహనాలను నిలపకుండా వెళ్లాలని, నిబంధనలు ఉల్లఘించిన వారిపై వెయ్యి రూపాయలు చలానాలు విధిస్తామని వాహనాదారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు.

రాంగోపాల్‌పేట్: రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా శనివారం ప్యాట్నీ సెంటర్‌లో ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించి ఫ్రీ లెఫ్ట్ గురించి వాహనదారులకు రోడ్డు భద్రతపై మహంకాళి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఉపశంకర్, ఎసైలు అవగాహన కల్పించారు.

తిరుమలగిరి: జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల భాగంగా తిరుమలగిరి ఆర్టీఓ అధికారి ఎర్ర స్వామి నేతృత్వంలో కార్యాలయంలో ఆటోవాలతో కలిసి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.



రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్న మహంకాళి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఉపశంకర్, ఎసైలు ఇతర సిబ్బంది

మూట, ముల్లెతో మల్లన్న చెంతకు..

నేడే పట్నంవారం...

● ప్రారంభం కానున్న జానపదుల మహాజాతర

● భక్తజనంతో ఆలయపరిసరాల కిటకిట

● వసతిగదులు దొరకక భక్తుల ఇబ్బందులు



శనివారం ఆలయం వద్ద భక్తుల రద్దీ

చేర్యాల, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): జానపదుల జనజాతరకు ప్రముఖ శైవక్షేత్రం కొమురవెల్లి మల్లికార్జునస్వామి దేవాలయం సిద్ధమైంది. జాతరలో మొదటి ఆదివారం (పట్నంవారం) మల్లన్న దర్శనార్థం హైదరాబాద్‌కు చెందిన భక్తులు శనివారం సాయంత్రానికి మూటముల్లెతో కొమురవెల్లికి చేరుకున్నారు. దీంతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. భక్తులు కాళ్లు, చేతులు శుభ్రపరచుకోకుండానే నేరుగా స్వామివారిని ధూళిదర్శనం చేసుకుని ఒడిబియ్యాలు పోసి మొక్కులు తీర్చుకున్నారు. ఆదివారం మల్లన్నకు బోనాలు, పట్నాలు వేసి మొక్కులు చెల్లించుకోవడంతో పాటు మల్లన్న ఆలయగుట్టపై ఉన్న ఎల్లమ్మ దేవతకు బోనాలు నివేదించనున్నారు. సోమవారం తోటబావి ప్రాంగణంలో హైదరాబాద్ యాదవసంఘం ఆధ్వర్యంలో పెద్దపట్నం, అగ్నిగుండాలు నిర్వహించనున్నారు. ఇందుకోసం స్నానాల కోసం తోటబావి, కోడెల స్తంభం, మల్లన్న చెరువు సమీపంలో బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్ సిద్ధం చేశారు. ధర్మ, ప్రత్యేక, వీఐపీల క్యూలైన్ ఏర్పాటు చేశారు.

కానరాని ఉచిత వాహన సౌకర్యం

కొమురవెల్లి శివారులోనే వాహనాలను ఆపిన నేపథ్యంలో పార్కింగ్ ప్రదేశాల నుంచి భక్తులను ఆలయం వరకు తీసుకువచ్చేందుకు ఉచిత వాహన సౌకర్యం ఏర్పాటు చేయాలని మంత్రి కొండా సురేఖ సూచించారు. కానీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో భక్తులు, ముల్లె, మూటనెత్తినపెట్టుకుని వంట సామగ్రి చేతపట్టుకుని నడుచుకుంటూ వచ్చి తంటాలుపడ్డారు.

చుక్కలనంటిన ప్రైవేటు గదుల అద్దె

ఆలయ పరిధిలోని గదులను దాతలకు కేటాయించగా, భక్తుల రద్దీ కారణంగా ప్రైవేటు గదుల యాజమానులు మూడు రోజులకు రూ.4-8 వేల చొప్పున అద్దె అడ్డగోలుగా వసూలుచే శారు. చిన్నపాటి ఖాళీస్థలంలో తడకలు అడ్డుపెట్టి రూ.2వేలు చొప్పున అద్దెకు ఇచ్చారు. ఆర్థికస్థోమత లేని వారు ఆరుబయట ప్రదేశాలలో గుడారాలు వేసుకోగా, మరికొంతమంది చెట్టు నీడన తలదాచుకున్నారు.

ఫ్లెక్సీలపై బీఆర్‌ఎస్, సీపీఎం ఆగ్రహం

ఆలయ రాజగోపుర ఆవరణతోపాటు జనం ఎక్కువగా ఉండే ప్రధాన ప్రదేశాలలో కటౌట్లు ఏర్పాటు ఏర్పాటు చేయడంతో బీఆర్ఎస్, సీపీఎం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఫ్లెక్సీలు తొలగించాలని డిమాండ్‌చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతశోభన్ రెడ్డి

విద్యార్థుల ప్రతిభను వెలికితీయాలి

● డిప్యూటీ మేయర్ శ్రీలతశోభన్ రెడ్డి

తార్నాక, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల ప్రతిభను పాఠశాల స్థాయి నుంచే వెలికితీసేవిధంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కృషి చేయాలని జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతశోభన్ రెడ్డి అన్నారు. శనివారం లాలాపేట్‌లోని వినోభానగర్ కమ్యూనిటి హాల్‌లో అప్సా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంద్ర ధనస్సు బాలల సంగం చైల్డ్ ఫ్రెండ్లీ వార్డ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వినోభానగర్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు తమ సమస్యలను డిప్యూటీ మేయర్ దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో స్పందించిన ఆమె విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించేవిధంగా చర్యలు తీసుకోవాలని సంబదిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులను పాఠశాల స్థాయి నుంచే అన్ని రంగాలలో రాణించేవిధంగా వారిని ప్రోత్సహించాలని సూచించారు. కార్యక్రమంలో అప్సా కోఆర్డినేటర్ మంజుల తదితరులు పాల్గొన్నారు.



మీడియా సమావేశంలో పాల్గొన్న వివిధ దేవాలయాల కమిటీ సభ్యులు

ఆలయాల పరిరక్షణకు ఉద్యమించాలి

బోయిన్‌పల్లి, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంలో భాగంగా ఆలయాలకు, భక్తుల మనోభావాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్మించాలని దేవాలయ కమిటీతో చర్చలు జరిపిన తర్వాతనే నిర్ణయాలు తీసుకోవాలని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు టీఎన్ మురారి అన్నారు. త్వరలో కంటోన్మెంట్ ప్రాంతంలో నిర్మించనున్న ఎలివేటర్ ప్రాజెక్ట్ నిర్మాణంతో దాదాపు 20 నుంచి 25 హిందు దేవాయాలు కూల్చివేతకు గురవుతున్నాయి. ఈ నేపథ్యంలో హిందు భక్తుల మనోభావాలు పూర్తిస్థాయిలో కించపరిచే విధంగా ఉన్నాయని ఆరోపిస్తూ కంటోన్మెంట్ ప్రాంతంలోని సుమారు 25 దేవాలయాలకు సంబంధించిన వివిధ ఆలయాల కమిటీ సభ్యులు, ప్రతినిధులతో శనివారం మీడియా సమావేశం ఏర్పాటుచేశారు. వారు మాట్లాడుతూ ఆలయాల పరిరక్షణకు హిందువులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మనోభావాలను పరిగణలో ఉంచుకొని హిందు దేవాలయాలకు ఏ రకమైన హాని కలుగకుండా చూసుకోవడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత వహించాలన్నారు. సమావేశంలో ప్రకాష్‌బాబు, బాలకృష్ణ, నరేందర్ గౌడ్, నర్సింగ్, అర్జున్, ఈవో చంద్రారెడ్డి పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

డీవైఎఫ్ఐ క్యాలెండర్ ఆవిష్కరణ

హైదరాబాద్ సిటీ, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): భారత ప్రజాతంత్ర యువజన సమైక్య (డీవైఎఫ్ఐ) నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ యువత డ్రగ్స్, గంజాయి, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. మహనీయులను స్ఫూర్తిగా తీసుకుని సన్మార్గంలో నడవాలన్నారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జావిద్, నాయకులు రాజయ్య, హస్మిత, తదితరులు పాల్గొన్నారు.